క్లుప్తంగా

వైభవంగా కంఠమహేశ్వర స్వామి కల్యాణం



ముచ్చర్లలో స్వామివారి కల్యాణం

కామేపల్లి (కారేపల్లి): ముచ్చర్లలో గౌడ సంఘం ఆధ్వర్యాన కంఠమహేశ్వరస్వామి కల్యాణ వేడుకలు కన్నులపండువగా నిర్వహించారు. ఈమేరకు ఆదివారం గ్రామంలో మేళతాళాల నడుమ మహిళలు, చిన్నారులు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద గౌడ గడేపల్లి నరసయ్య, చిర్రా వెంకన్న, ఉమ్మగాని రాజాలు, శ్రీను, నాగేశ్వరరావు, గోపయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

పాపటపల్లిలో పాండవుల పండుగ



పండుగ నిర్వహిస్తున్న గ్రామస్తులు

రఘునాథపాలెం: మండలంలోని పాపటపల్లిలో ఆదివారం ఘనంగా పాండవుల పండుగ, విగ్రహాలకు జలాభిషేకం నిర్వహించారు. పాపటపల్లిలో ప్రతి ఏడాది తరహాలోనే వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలని కోరుతూ.. ముదిరాజుల సంఘస్తుల ఆధ్వర్యాన ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాండవులకి పాలు, పొంగలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తోట నారాయణ, పోయిల బోయిన వెంకట్రామయ్య, పిట్టల కొండయ్య, వెంకన్న, చిన్నబోయిన సైదులు, పర్వత సైదులు తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధుడి మృతి

రఘునాథపాలెం: మండలంలోని హరియతండాకు చెందిన బానోత్ చిన్న (100)అనే వృద్ధుడు శనివారం రాత్రి మృతి చెందాడు. చనిపోయే వరకూ తన పనులు తానే చేసుకునే వాడని, గ్రామాభివృద్ధిలో తన వంతు కృషి చేశారని పలువురు పేర్కొన్నారు. మృతదేహాన్ని రఘునాథపాలెం జెడ్పీటీసీ మాలోత్ ప్రియాంక, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అజ్మీర వీరునాయక్, సర్పంచ్ కాంతి, ఉపసర్పంచ్ దేశీయ నాయక్, నాయకులు బాబు, ప్రసాద్, శీను, భద్య తదితరులు సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

గంగమ్మ బోనాల జాతర



బోనాలతో వస్తున్న భక్తులు

నేలకొండపల్లి: మండల కేంద్రంలో గంగమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం బోనాల జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలుత పట్టణంలో బోనాలను ఆటపాటలు, డప్పు వాయిద్యాలతో భారీ ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వానలు కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ ప్రతినిధులు, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

'రాయల' పరామర్శ

తిరుమలాయపాలెం: మండలంలోని బాలాజీ నగర్ తండాకు చెందిన భూక్యా రామ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. ఆదివారం ఈమేరకు టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు రామ్య చిత్రపటానికి నివాళులర్పించాక.. కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, సాగర్‌రెడ్డి, ఎంపీటీసీ పాప్యా నాయక్, బాజా సత్యనారాయణ, ఆనందరావు, వీరన్న, మహేష్ పాల్గొని నివాళులర్పించారు.

రెండు మేకలు అపహరణ

ఖమ్మంరూరల్: మండలంలోని తీర్థాలలో భూక్యా వెంకన్నకు చెందిన రెండు మేకలను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. రోజు మాదిరిగానే వెంకన్న శనివారం సాయంత్రం కూడా మేకలను మేపుకొని తన ఇంటి ఆవరణలో ఉంచాడు. ఈక్రమంలో దొంగలు గుంపులో ఉన్న రెండు మేకలను ఎత్తుకెళ్లారు. ఆదివారం తెల్లారి చూసేసరికి రెండు మేకలు కనిపించకపోవడంతో అవి అపహరణకు గురైనట్లు గుర్తించి లబోదిబోమంటున్నాడు. వీటి విలువ రూ. 30వేలు ఉంటుందని వాపోయాడు.

నగరంలో సినిమాలు

తిరుమల	బేబి
వినోద	ఓపెన్ హైమర్
సాయిరాం	సామజవరగమన
ఆదిత్య	హత్య
శ్రీనివాస	హిండింబ

- ఖమ్మంగాంధీచౌక్

పట్టుదలతో పతకాలు..

అసౌకర్యాల నడుమ.. అద్భుత ఫలితాలు

- విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్న పీఈటీ
- ఇప్పటికే జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌కు 20 మంది ఎంపిక



పరుగుపందెంలో శిక్షణ ఇస్తున్న సుధాకర్



పాఠశాలలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

ఖమ్మం స్పోర్ట్స్: అతనో వ్యాయామ ఉపాధ్యాయుడు. పాఠశాల విద్యార్థులను క్రీడల్లో రాణించే విధంగా కృషి చేయడమే అతని లక్ష్యం. ఎలాంటి క్రీడా సదుపాయాలు లేకపోయిన ఉత్తమ ఫలితాలు సాధించిన ఘనత అతడికి దక్కింది. అతను ఎవరో కాదండి.. ఉమ్మడి జిల్లాగా ఉన్న సమయాన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పలు ప్రాంతాల్లోని పాఠశాలల్లో పని చేసిన పీఈటీ ఎం.సుధాకర్. అతడు అథ్లెటిక్స్ రంగంలో సాధించిన ఘనతపై ఓ లుక్ వేద్దాం

జాతీయ స్థాయికి పలువురు..

సబ్ జూనియర్ గోవింద్రాల పాఠశాల నుంచి లకావత్ దీప్తి వరుసగా ఆరు జాతీయ స్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహించింది. ఎల్.సౌజన్య జమ్ము కశ్మీర్‌లో జరిగిన అండర్-16 జాతీయ టోర్నీకి ఎంపికైంది. ఎల్. విక్రం లాంగ్ డిస్టెన్స్ రన్‌లో జిల్లాలో తనకుంటు ఎదులేని రన్నర్‌గా ఎదిగాడు. హెచ్.తరుణ్ రెండుసార్లు, అనూష ఒకసారి జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొన్నారు. కేవలం గోవింద్రాల ఉన్నత పాఠశాలనుంచి 15 మంది జాతీయస్థాయిలో పాల్గొనడం విశేషం. అదేవిధంగా కామేపల్లి మండలం కొమ్మినేపల్లి ఉన్నత పాఠశాలకు 2018 నుంచి నేటి వరకు పలువురిని జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేలా చేశాడు. వినోద్, సమీర్, బి.వెంకటేష్, బి.బిందులు జాతీయస్థాయి పోటీలకు, రమ్య, పవిత్ర, నందిని, నాగరాజు, నాగేంద్రబాబు, ఎ.నాగరాజు, అనిల్, సతీష్, పవన్ రాష్ట్రస్థాయి పోటీల్లో తమ వయస్సు కేటగిరిల ప్రకారం రాణిస్తున్నారు. ఈ ఫలితాలతోనే కాక జిల్లాస్థాయిలో జరిగే పోటీలతో మండలస్థాయిలో సదరు పాఠశాలలు చాంపియన్లుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుంది.

సౌకర్యాలు లేకపోయినా..

కామేపల్లి మండల పరిధిలోని గోవింద్రాల, కొమ్మినేపల్లిలో ఎలాంటి క్రీడా మైదానాలు లేకపోయినా తనలో ఉన్న నైపుణ్యంతో ఇరుకు స్థలంలో శిక్షణలు కొనసాగిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పొలంగట్లపై పరుగెత్తించిన సంఘటనలూ ఉన్నాయి. సౌకర్యాలు లేకపోయిన సుధాకర్ ప్రయత్నిస్తున్న తీరుకు తొటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు మద్దతు తెలుపుతున్నారు.

ప్రస్థానం మొదలైందిలా..

అథ్లెటిక్స్ రంగంలో జిల్లాస్థాయి నుంచి జాతీయ స్థాయి పోటీల వరకు క్రీడాకారులు ఎదిగేందుకు ఎంతో కృషి, పట్టుదల ఉండాలి. ఈ నేపథ్యంలో 1997లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా వృత్తి ప్రారంభించిన సుధాకర్.. 2009లో కామేపల్లి మండలం గోవింద్రాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీపై వచ్చాడు. నాటి నుంచి 20 మందికి పైగా అథ్లెట్లను తయారు చేయడంలో కీలక పాత్ర పోషించారు. కాగా, జిల్లా కేంద్రానికి దగ్గర ఉండడంతో సీనియర్ అథ్లెటిక్స్ కోచ్ ఎండీ. గౌస్ వద్ద మెళకువలను అవగతం చేసుకుని అదేస్థాయిలో అథ్లెట్లకు శిక్షణ ఇచ్చి జాతీయస్థాయికి ఎదిగేలా చేశాడు.

ఫలితాలే లక్ష్యంగా..



తాను ఎక్కడ విధుల నిర్వహించిన విద్యార్థుల భవిష్యత్‌పైనే దృష్టి సారిస్తా. పాఠశాలస్థాయి క్రీడల్లో పాల్గొని పట్టుదలతో శ్రమిస్తే ఫలితాలు అవే వస్తాయి. తనకు మంచి విద్యార్థులు ఉండడం.. దానికి అనుగుణంగా శిక్షణ ఇవ్వడం వల్లే అత్యధికంగా జాతీయస్థాయిలో పాల్గొనగలిగారు. నా కష్టానికి ఫలితం దక్కింది.

– ఎం.సుధాకర్, కొమ్మినేపల్లి జెడ్పీహెచ్ఎస్ పీఈటీ

కార్మికుల సంక్షేమానికి కృషి



నూతన కార్యవర్గ సభ్యులను అభినందిస్తున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మంగాంధీచౌక్: పేద లారీ ఓనర్స్, కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం రాత్రి ఖమ్మం పట్టణ లారీ యజమానుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నగరంలోని కాల్వొడ్డులోని లారీ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు. మంత్రి పువ్వాడ సమక్షంలో లారీ అసోసియేషన్ అధ్యక్షుడు దొంతరబోయిన భద్రం, ప్రధాన కార్యదర్శి బోయపాటి వాసులతో పాటు ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి కేటాయించిన ధాన్యం, మొక్కజొన్నలు వంటి పంటల రవాణా టెండర్లను ఖమ్మం పట్టణ లారీ అసోసియేషన్‌కు అప్పగించామని, పేద లారీ ఓనర్లు, కార్మికుల ప్రయోజనాలకు ప్రభుత్వం చేయూతనిస్తుందని తెలిపారు. ఈ మేరకు ఇటీవల మరణించిన సంఘ సభ్యుల కుటుంబాలకు రూ.లక్ష చొప్పున చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, వైరా మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం ఏఎంసీ చైర్‌పర్సన్ దోరేపల్లి శ్వేత, ఆర్జేసీ కృష్ణ, తోట రామారావు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల సమస్యలపై పీడీఎస్‌యూ ధర్నా..



విద్యార్థులతో కలిసి ధర్నా చేస్తున్న నాయకులు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 15వ డివిజన్ పుట్టకోట వద్ద ఓ ప్రైవేట్ కాలేజీ భవనంలో ఉన్న ముదిగొండ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యాన ఆదివారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ.. విద్యార్థులకు గత నాలుగు రోజులు క్రితం మోటార్‌పాడైపోవడంతో తాగడానికి, స్నానాలకు, వంటలకు, బట్టల ఉతకడానికి నీరులేక వర్షపు నీటిని డ్రమ్ములో పట్టుకొని వాడుకోవాల్సి పరిస్థితి దాపురించిందన్నారు. సుమారు 600 మంది విద్యార్థులు నీళ్ల కోసం మున్సిపల్ కార్పొరేషన్ నీటి ట్యాంకర్‌పైనే విద్యార్థులు ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు స్నానాలతో పాటు సమయానికి తిండిలేక అలమటిస్తు అర్ధాకలితో చదువుకునే పరిస్థితి ఉందని అధికారులపై వారు మండిపడ్డారు. భోజనం బాగోలేదని గురుకుల వైస్ ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లిన విద్యార్థులపై దాడి చేసిన పరిస్థితి ఉందనే విషయం సోషల్ వెల్ఫేర్ గురుకుల జిల్లా ఆర్సీఓకు తెలిసినా స్పందించలేని ఆయన ఆరోపించారు. తక్షణమే జిల్లా కలెక్టర్, గురుకుల సొసైటీ సోషల్ వెల్ఫేర్ అధికారులు స్పందించి బాధ్యులను సస్పెండ్ చేయాలని, గురుకులంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షురాలు దీపిక, జిల్లా కోశాధికారి లక్ష్మణ్, జిల్లా నాయకులు కరుణ్, వినయ్, మణి, పృథ్వి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాతో ప్రజా ఉద్యమాలకు సిద్ధం



సమావేశంలో మాట్లాడుతున్న పిట్టల రవి

తిరుమలాయపాలెం: ప్రజా సమస్యలను వెలికి తీయడంలో సోషల్ మీడియా పాత్ర కీలకమని సోషల్ మీడియాను ఉపయోగించుకుని ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఎం సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి అన్నారు. ఆదివారం మండలంలోని తిరుమలాయపాలెంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. మణిపూర్ ఘటనను సోషల్ మీడియానే ప్రజల ముందుకు తెచ్చిందని, గ్రామాల్లోని ప్రజల కష్టాలను కార్యకర్తలు సోషల్‌మీడియా ద్వారా పరిష్కార మార్గాలు చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ వై.విక్రమ్, డివిజన్ కన్వీనర్ నవీన్‌రెడ్డి, బోడపట్ల కార్తిక్, నాయకులు బషీరుద్దీన్, శ్రీను, పిట్టల పాపారావు, మహేందర్, దిండు మంగపతి, గాదె వరుణ్, సాయికృష్ణ, పప్పుల ఉపేందర్‌లు పాల్గొన్నారు.

వరంగల్ డిక్లరేషన్‌ను విస్తృతం చేయాలి



మాట్లాడుతున్న బాజా సత్యనారాయణ

తిరుమలాయపాలెం: రాహుల్‌గాంధీ సమక్షంలో ప్రకటించిన వరంగల్ డిక్లరేషన్‌ను విస్తృతం చేసి ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు బాజా సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని దమ్మాయిగూడెంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నియంతృత్వ పోకడలపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు వ్యతిరేక విధానాలను వివరించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కిసాన్ కాంగ్రెస్ కమిటీలను బలోపేతం చేసేందుకు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మైనంపల్లి ఆనందరావు, మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, జూలకంటి సాగర్‌రెడ్డి, వేముల ఉపేందర్, ఎంపీటీసీ పాప్యానాయక్, శ్రీను, జడల రమేష్, రావూరి యాకూబ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు సముచిత స్థానం కల్పించాలి



మాట్లాడుతున్న పిట్టల వెంకటనర్సయ్య

ఖమ్మం మామిళ్లగూడెం: చట్టసభల్లో ముదిరాజ్‌లకు సముచిత స్థానం కల్పించాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిట్టల వెంకటనర్సయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కనీసం 10 ఎమ్మెల్యేలు, నాలుగు నుంచి ఐదు వరకు ఎంపీ సీట్లు కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తామని హెచ్చరించారు. మణిపూర్ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఉమ్మడి జిల్లా కన్వీనర్ కొప్పెర జానకిరాములు, జిల్లా యూత్ అధ్యక్షుడు పొన్నెబోయిన సాయి, నాయకులు హనుమంతరావు, నాగేశ్వరావు, కోటయ్య, సంగమేశ్వరావు, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమి వితరణ



అంగీకార పత్రం అందిస్తున్న దాతలు

నేలకొండపల్లి: మండలంలోని మంగాపురంతండా పంచాయతీలోని రేగులగడ్డ (చిన్నతండా)లో నూతనంగా నిర్మించనున్న మేరమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన జీహెచ్ఎంసీలోని విద్యుత్ సంస్థలో డీఈఈగా పని చేస్తున్న దీరావత్ కోటేశ్వరరావు 8 కుంటల భూమిని వితరణగా అందించారు. ఆదివారం గ్రామ పెద్దల సమక్షంలో అంగీకార పత్రం అందించగా.. దేవాలయ నిర్మాణ కమిటీ వారు కోటేశ్వరరావు కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ రైల్వే సూపరింటెండెంట్ శ్రీకాంత్, కస్టమ్స్ ఆఫీసర్ మూడు జగన్, విద్యుత్ సంస్థ డీఈఈలు తేజావత్ వెంకటేశ్వర్లు, బి.బాల్యానాయక్, కాంతారావు, సర్పంచ్ భూక్యా సుధాకర్, ఎంపీటీసీ తేజావత్ అరుణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బీ.ఎస్. రావు ఆదర్శప్రాయుడు..



నివాళులర్పిస్తున్న చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య

ఖమ్మం సహకారనగర్: శ్రీ చైతన్య ఇండియా విద్యా సంస్థల ఫౌండర్, చైర్మన్ డాక్టర్ బీ.ఎస్. రావు ఆదర్శప్రాయుడని, ఆయన చూపిన మార్గం పలువురికి అనుసరణీయమని తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ అన్నారు. ఆదివారం నగరంలోని ఓ కల్యాణ మండపంలో నిర్వహించిన బీ.ఎస్. రావు సంస్మరణ కార్యక్రమంలో బీఎస్ రావు చిత్రపటానికి నివాళులర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. బీ.ఎస్.రావు అకాల మరణం చాలా బాధాకరమని, విద్యావ్యవస్థలను మహోన్నత స్థాయికి తీసుకువెళ్లడం ఆయనకే సాధ్యమైందన్నారు. డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు ఎదగాలనే సంకల్పంతో బీ.ఎస్.రావు నిరంతరం శ్రమించారన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల హృదయ్ స్కూల్ చైర్మన్ సాంబశివరెడ్డి, చింతనిప్పు రామకష్ణ, చింతనిప్పు శ్రీదేవి, శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల సీఈఓ శ్రీనివాస్, ఏజీఎంఎస్, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

నడ(ర)కయాతన..!



కూసుమంచిలోని ఎస్సీ కాలనీలో అంతర్గత రోడ్లు చినుకు పడితే చిత్తడిగా మారుతున్నాయి. రోడ్లన్నీ బురదమయంగా మారడంతో కనీసం నడవడానికి కూడా వీలులేకుండా పోతోందని, బయటకు వెళ్లాలంటే నడ(ర)క యాతనగా ఉందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి స్పందించి సీసీ రహదారి నిర్మించి తమ కష్టాలు తీర్చాలని నివాసులు కోరుతున్నారు.

- కూసుమంచి

నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



వెంకటేశ్వరరావును సత్కరిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని గాంధీచౌక్ కిరాణం అండ్ జాగిరి మర్చంట్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఆదివారం నగరంలోని సంఘం కార్యాలయంలో జరిగింది. నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడిగా వేములపల్లి వెంకటేశ్వరరావు, అధ్యక్షుడిగా చిల్లంచర్ల రాధాకృష్ణ, ఉపాధ్యక్షులుగా వేములపల్లి శ్రీనివాసరావు, కుక్కడపు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా వజ్రపు చక్రపాణి, కోశాధికారిగా పుల్లఖండం విజయ్, సహాయ కార్యదర్శులుగా రాయపూడి వీరేందర్, అర్వపల్లి జయప్రకాష్‌తో పాటు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల డాక్టరేట్ పొందిన సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ వేములపల్లి వెంకటేశ్వరరావును అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.

బాధితులకు యువత సాయం

నేలకొండపల్లి: నేలకొండపల్లికి చెందిన చింతల శ్రీను ప్రమాదంలో కాలు పొగొట్టుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండగా.. స్థానిక యువత ఎస్.వీ.బాబు, సామాల రామకృష్ణలు దాతల నుంచి విరాళాలు సేకరించి రూ.8 వేల నగదు, క్వింటా బియ్యం అందించారు. అదే విధంగా కొలికపొంగు ఉమ పిల్లల చదువులకు అవసరమైన పుస్తకాలు, బ్యాగులు, బియ్యం, దుస్తులు అందించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి డెవలప్‌మెంట్ ట్రస్ట్ అధ్యక్షుడు ఓరుగంటి నారాయణరావు మాట్లాడుతూ.. సమాజంలో యువత ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శంగా నిలవాలన్నారు.

చిన్ననాటి స్నేహితుడికి చేయూత



నగదు అందజేస్తున్న తోటి స్నేహితులు

కూసుమంచి: అనారోగ్యంతో బాధపడుతున్న చిన్ననాటి స్నేహితుడికి వైద్య ఖర్చుల నిమిత్తం తోటి స్నేహితులు చేయూతనిచ్చారు. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం చనుపల్లి గ్రామానికి చెందిన చెవుల నరేందర్ హైదరాబాద్‌లో కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ఈక్రమంలో ఇటీవల అతడికి పక్షవాతం రావడంతో కాలు, చేయి పడిపోయాయి. విషయం తెలుసుకున్న పెరికసింగారం, జక్కేపల్లి గ్రామాలకు చెందిన (2006–07 బ్యాచ్) నాటి స్నేహితులు రూ.30వేలు ఆర్థిక సాయాన్ని ఆదివారం నరేందర్‌కు అందజేశారు.

పెల్లుబికిన నిరసనలు..

మణిపూర్‌లో గిరిజన ప్రజలపై జరుగుతున్న హింసాకాండను తక్షణమే ఆపాలని డిమాండ్ చేస్తూ ఆదివారం సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా, పీవైఎల్, పీడీఎస్‌యూ, కేవీపీఎస్, ప్రగతి శీల మహిళ సంఘం, సీసీఏ, ప్రజాస్వామిక, వామపక్ష అభ్యుదయ, దళిత, గిరిజన సంఘాలు, స్పుర్శ సామాజిక అధ్యయన వేదిక, బీఎస్పీ, క్రైస్తవుల ఆధ్వర్యంలో నిరసనలు, రాస్తారోకోలు, ర్యాలీలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ, మణిపూర్ సీఎం బీరెన్‌సింగ్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. మణిపూర్‌లో ఇద్దరు మహిళలపై అనుమానుషంగా ప్రవర్తించినవారిని కఠినంగా శిక్షించాలని,అక్కడ జరుగుతున్న అల్లర్లను అదుపు చేయలేని బీజేపీ ప్రభుత్వం వెంటనే వైదొలగాలని నినదించారు. – సాక్షి నెట్‌వర్క్



అంబేడ్కర్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న వివిధ సంఘాల నాయకులు



ఖమ్మంగాంధీచౌక్: జెడ్పీ సెంటర్‌లో క్రైస్తవుల నిరసనలో మాట్లాడుతున్న మేయర్ నీరజ



ఖమ్మంరూరల్: ఎంవెంకటాయపాలెంలో ర్యాలీ నిర్వహిస్తున్న కేవీపీఎస్ నాయకులు



తిరుమలాయపాలెం: దిష్టిబొమ్మను దహనం..



నేలకొండపల్లి: బీఎస్పీ నాయకుల రాస్తారోకో